


ఆదివారం 5 అక్టోబర్ 2025 పేజీలు : 10

# మెదక్ జిల్లా జడ్పీ స్థానాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకుంటాం



మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పై ప్రజలు విసుగు చెంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. శనివారం మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండల్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ చేరారు.స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసాలకు విసిగిపోయి బీఆర్ఎస్ పార్టీలో చేరిన 30 మంది నాయకులు కార్యకర్తలు. మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ తాడేపు మహిపాల్, నిరుడి సత్యం, సాయిబాబా, అడ్వకేట్ గొల్ల శ్రీనివాస్, గాలి మల్లేష్, మేకల మల్లయ్య, పి. కిషన్, గణపతి, వెంకటేష్ తోపాటు తదితరులు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి మాజీ మంత్రి హరీష్ రావు ఆహ్వానించారు.

# తాత్కాలిక మరమ్మతుల పనులు పూర్తి చేయాలి


జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 04:** గతంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వంతెనలు చెరువుల తాత్కాలిక పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. శనివారం మెదక్ ,నిజాంపేట్ రామాయంపేట మండలోని పర్వతాపూర్, హవేలీ ఘనపూర్ మండలాలలో వర్షానికి దెబ్బతిన్న రోడ్లను వంతెనలను చెరువులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో



# స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసీఎంసీ రూల్స్ ను తప్పక పాటించాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసి ఎంసి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) రూల్స్ ను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారీ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎంసీఎంసీ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎంసి ఎంసి మీడియా కేంద్రంలో రిజిస్టర్లు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఐడి ఓసి లో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూల్స్ ను పాటించాలని, రూల్స్ కు లోబడి అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఎం సి ఎం సి లో పలు అనుమతులు పొంది తద్వారా ఎన్నికలకు ముందు కెళ్లాలని సూచించారు. ఎం సి ఎం సి లో ప్రకటనలు,మొదలగునవి ఎంసీఎంసీ ద్వారానే అభ్యర్థులు అనుమతి పొందాల్సిందని అన్నారు



# వైభవంగా దుర్గామాత శోభ యాత్ర

**కౌడి పల్లి ప్రజా జ్యోతి అక్టోబర్4** మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను శనివారం గ్రామ పెద్దలు యువకులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. రకరకాల పువ్వులతో శోభాయాత్రకు వాహనాన్ని అందంగా ముస్తాబు చేశారు. దుర్గామాత ప్రతిమను వాహనంపై ఉంచి శోభాయాత్రను గ్రామ ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. శోభాయాత్రకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కిష్టపూర్ ప్రసాద్ బృందం డోలు వాయిద్య కళాకారులు పోతురాజుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్రలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహిళలు బతుకమ్మ ఆట యువతులు కోలాటం యువకులు డీజే సౌండ్ కు ప్రత్యేక నృత్యాలు చేశారు. అనంతరం గ్రామ నడిబొడ్డున దుర్గామాత లడ్డుని వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో పలువురు పాల్గొనగా గ్రామానికి చెందిన గాదే మల్లేశం మౌనిక దంపతులు 40 వేల రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా



గ్రామ యువకులు మల్లేష్ దంపతులను శాలువాతో సత్కరించి లడ్డును ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ధర్మసాగర్ కౌడిపల్లి మీదుగా ఏడుపాయల మంజీరా నది తీరంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యువతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆమెరికా గన్ కల్చర్‌కు

## హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి బలి

**హైదరాబాద్ :** ఆమెరికాలో పెరిగిపోతున్న గన్ కల్చర్ మరో అమాయకుడిని బలి తీసుకుంది. డల్లాస్‌లో నగరంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీ నగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి.. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అయితే నేటి తెల్లవారుజామున దుండగుడి కాల్పుల్లో అతను కన్నుమూశాడు. కాల్పులకు పాల్పడింది ఓ నల్ల జాతీయుడని సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం స్పందించాల్సి ఉంది.

## రేవంత్ రెడ్డి పక్కా దొంగనే..

## నిప్పులు చెరిగిన హైడ్రా బాధితులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులకు హైడ్రా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. అర్ధరాత్రి వేళ బస్తీలపై హైడ్రా బుల్డోజర్లు విరుచుకు పడుతున్నాయి. నిరుపేదల గుడిసెలను, రేకుల ఇండ్లను నేలమట్టం చేస్తూ.. వారి కడుపును కొడుతున్నారు హైడ్రా అధికారులు. మొన్న బతుకమ్మ పండుగ మొదటి రోజే గాజుల రామారంలో కూల్చివేతలు చేపట్టి పేదలకు నిలువ నీడ లేకుండా చేసిన హైడ్రా సిబ్బంది.. నేడు దసరా పండుగ తెల్లారే కొండాపూర్‌లో నిరుపేదలకు చెందిన పలు నిర్మాణాలను తొలగించారు.కొండాపూర్‌లోని భిక్షపతి నగర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామునే బుల్డోజర్లు, ప్రొక్లైన ర్లతో వచ్చిన అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.ఈ సందర్భంగా బాధిత మహిళలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైడ్రా అధికారులపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి దొంగ కాబట్టే చీకట్ల వచ్చి ఇండ్లు కూలగొట్టిండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములు కాంగ్రెస్ ప్రభుత్వమే లాక్కుంటుంది. రేవంత్ రెడ్డి పక్కా దొంగ కాబట్టే.. తెల్లవారుజామున 4 గంటలకు మా ఇండ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపించాడని ధ్వజమెత్తారు.చివరకు రేవంత్ రెడ్డి మెడలో చెప్పుల దండలు వేస్తాము అని మహిళలు మండిపడ్డారు. ఈ భూమి అప్పట్లో ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకుంటే ఇందిరా గాంధీ ఇచ్చింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడు అని మహిళలు కన్నీరు పెట్టుకున్నారు.

## రేవంత్ రెడ్డికి దమ్ముంటే

## సెక్యూరిటీ లేకుండా రమ్మను...

**కొండాపూర్‌లోని భిక్షపతి నగర్‌లో పేదల ఆక్రందన**

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మహిళలు నిప్పులు చెరుగుతున్నారు. ఇందిరా గాంధీ భూములిస్తే.. రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు. కొండాపూర్‌లోని భిక్షపతి నగర్‌లో పేదలకు సంబంధించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేయడంతో.. రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.భూముల దందా చేసుకుని బతికే దొంగ రేవంత్ రెడ్డి అంటూ ఓ మహిళ మండిపడింది. రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండ వస్తే ఇక్కడనే పండబెట్టి తొక్కుతం అని హెచ్చరించింది. కేసీఆర్ మా చెలకల జోలికి ఎన్నడు రాలేదు అని మరో మహిళ పేర్కొంది. తులం బంగారం లేదు.. 2500 ఇవ్వలేదు.. పెన్షన్లు లేవు.. కరెంట్ బిల్లులు మాఫీ కాలేదు కానీ.. మా భూముల మీద రేవంత్ రెడ్డి పడిండు అని మరో మహిళ ధ్వజమెత్తింది.మరో వృద్ధురాలు మాట్లాడుతూ.. మా నాన్న పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుంటే ఇందిరా గాంధీ మాకు ఈ భూములు ఇచ్చిందని తెలిపింది. అప్పటి నుండి మమ్మల్ని ఎవరూ ఏం అనలేదు. రేవంత్ రెడ్డి వచ్చి మా భూముల మీద పడ్డాడు. హైడ్రా కూల్చివేతల్లో ఇల్లు పోగొట్టుకున్నానని ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

## పొన్నంపై అంజన్ ఆగ్రహం

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై సొంత పార్టీ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విభేదాలు వెలుగుచూస్తున్నాయి. జూబ్లీహిల్స్ టిక్కెట్ కోసం అంజన్ కుమార్ యాదవ్ ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు, హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నారు.ఉప ఎన్నికల్లో స్థానికులకు అవకాశం ఉంటుందని, బయటి నుంచి దిగుమతి ఉండదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై అంజన్ కుమార్ యాదవ్ స్పందించారు. పార్టీలో పొన్నం ప్రభాకర్ కంటే తాను సీనియర్ నాయకుడినని చెప్పారు. జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని, పొన్నం ప్రభాకర్ కాదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబం నుంచి ఒకరికి మించి ప్రజాప్రతినిధులుగా ఉన్నారని కూడా ఆయన గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మావతి, కోమటిరెడ్డి సోదరులు, మల్లు భట్టివిక్రమార్క, ఆయన అన్న మల్లు రవి, వివేక్ కుటుంబంలో ఆయన మంత్రిగా ఉంటే కొడుకు ఎంపీగా, సోదరుడు ఎమ్మెల్యేగా ఉన్నారని గుర్తు చేశారు. తన కుమారుడు ఎంపీగా ఉన్నంత మాత్రాన తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉండాలని మహమూద్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి ఉప ముఖ్యమంత్రిని, హోంమంత్రిని చేశారని గుర్తు చేశారు. నాయిని నర్సింహారెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి హోంమంత్రిని చేశారని అంజన్ కుమార్ యాదవ్ గుర్తు చేశారు.

## హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి

**తమకు తామే గొప్పగా ఊహించుకుంటున్నారు**

**అబద్దాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతున్నాడు**

**టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ఫైర్**

హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి సోకిందని,ఈ వ్యాది సోకినవారు తమకు తామే గొప్పగా ఊహించుకుంటారని,అబద్దాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతారని, టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు.శనివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ నార్సిసిస్టిక్ వ్యక్తిత్వం అనే ఈ వ్యాధి

## మహిళ అదృశ్యం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 4** మహిళా అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని భుజరంపేట గ్రామంలో శనివారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం భుజరంపేట గ్రామానికి చెందిన సందీ కృష్ణకు గత 11 సంవత్సరాల క్రితం కన్నారం గ్రామానికి చెందిన పుష్పలత తో వివాహం జరిగింది వారికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు శుక్రవారం రోజున కృష్ణ మరియు పుష్పలతకు ఇద్దరి మధ్యన గొడవ జరిగింది కృష్ణ పుష్పలతపై చేయి చేసుకున్నాడు కృష్ణ ముగ్గురు పిల్లలను తీసుకొని కౌడిపల్లి కి వచ్చి బుజరంపేట లోని ఇంటి వద్దకు వెళ్లి చూసేసరికి పుష్పలత కనిపించలేదు శనివారం వరకు పుష్పలత ఆచూకీ తెలవకపోవడంతో పుష్పలత భర్త కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మురళి తెలిపారు

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 4** శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని శనివారం ఘనంగా నిమజ్జనం చేశారు.వెల్దుర్తి పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను అందంగా అలంకరించి పట్టణంలో శోభా యాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు నృత్యాలు చేశారు. పట్టణంలోని ప్రధాన వీదుల గుండా భాజ భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఆమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చివరి రోజు దుర్గామాత విగ్రహాన్ని ఆనందోత్సవాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు.అనంతరం దేవత చెరువులో నిమజ్జనం చేశారు.

## నేడే బిజెపి అలయ్ బలయ్..

**-మాజీ ఎంపి బిబి పాటిల్ ఆధ్వర్యంలో సంబరాలు**

**-హాజరు కానున్న భాజపా రాష్ట్ర అధ్యక్షులు..**

**-విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపనపల్లి శివశంకర్**



**అందోలు, (ప్రజా జ్యోతి):** మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ ఆధ్వర్యంలో జోగిపేటలో అలయ్ బలయ్ కార్యక్రమం నేడు జరుగనుంది. ఆదివారం లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో జరిగే అలయ్ బలయ్ కార్యక్రమానికి జరుగుతున్న ఏర్పాట్లను శనివారం బిబి పాటిల్ స్వయంగా పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో మాట్లాడి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు ను ఆహ్వానించిన విషయం కార్యక్రమానికి హాజరవుతున్నందున అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపనపల్లి శివశంకర్ ప్రజా జ్యోతితో మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ అభిమానులు వేలాదిగా తరలివచ్చి జోగిపేటలో జరిగే అలయ్ బలయ్ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మెదక్ జిల్లా జడ్పీ స్థానాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకుంటాం

మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 04:** మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పై ప్రజలు విసుగు చెంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. శనివారం మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండల్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసాలకు విసిగిపోయి బీఆర్ఎస్ పార్టీలో చేరిన 30 మంది నాయకులు కార్యకర్తలు. మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ తాడేపు మహిపాల్, నిరుడి సత్యం, సాయిబాబా, అడ్వకేట్ గొల్ల శ్రీనివాస్, గాలి మల్లేష్, మేకల మల్లయ్య, పి. కిషన్, గణపతి, వెంకటేష్ తోపాటు తదితరులు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి మాజీ మంత్రి హరీష్ రావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతుందని దిమా వ్యక్తం చేశారు. అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. నమ్మి ఓటేసినందుకు నయవంచన చేసిండు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ 22 విద్యార్థుల నుండి వృద్ధుల దాకా, నిరుద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల వరకు అందర్నీ మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయే నని తెలిపారు. కేసీఆర్ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి పరిపాలన చేస్తే రేవంత్ రెడ్డి చెత్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని సంక్షోభం లోకి నెట్టాడని విమర్శించారు. పాలన గాలికి వదిలి ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప ఏడాదిన్నరగా చేసిన ఒక్క మంచి పని లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామ పంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయని వ్యాఖ్యానించారు. అత్యధిక కేంద్ర ప్రభుత్వ అవార్డులు సాధించిన తెలంగాణ గ్రామ పంచాయతీలు నేడు నిధులు లేక విలవిల బోతున్నాయ న్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిని అటకెక్కించారు. పారిశుద్ధ్యం పడకేసింది. విష జ్వరాలు ప్రబలుతున్నాయి. అయినా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సోయి లేదన్నారు. కనీసం కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే దిక్కులేదని కనుక స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెప్పబోతున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల కోసం కష్టపడి పని చేసి మరింత మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు సోములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, శ్రీనాథ్ రావు , శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పకృతి వనం వల్ల కోతులతోఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు ,,సమస్యను పరిష్కరించాలని

పంచాయతీ కార్యదర్శి రమాదేవికి వినతి,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 04:** శివ్వంపేట మండల కేంద్రంలో దుర్గ భవాని నగర్ లో పల్లె ప్రకృతి వనం ఉండడం వల్ల కోతులతో చాలా ఇబ్బందికరంగా మారింది అని ప్రకృతి వనంలో ఉన్న చెట్లపై కోతులు కూర్చుని చిన్నపిల్లలను కరవడం, తో పాటు భయబ్రాంతులకు గురిచేస్తున్నాయని, ఇక్కడనే అంగన్వాడి కేంద్రం ఉండడంతో చిన్నపిల్లలు కోతుల వల్ల చాలా భయంబ్రాంతులకు గురవుతున్నారని అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను పంపాలంటే భయం వేస్తుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు,ఈ సమస్యను పరిష్కరింపచేయాలని గ్రామపంచాయతీ వద్దకు వచ్చి గ్రామ కార్యదర్శి రమాదేవికి విన్నవించారు. మాజీ వార్డ్ నెంబర్ వంజరి కొండల్ ,కోవూరి వెంకటేష్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు,

# తాత్కాలిక మరమ్మతుల పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 04:** గతంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వంతెనలు చెరువుల తాత్కాలిక పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. శనివారం మెదక్ ,నిజాంపేట్ రామాయంపేట మండలోని పర్వతాపూర్, హవేలీ ఘనపూర్ మండలాలలో వర్షానికి దెబ్బతిన్న రోడ్లను వంతెనలను చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు.

## నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను రక్షించిన పోలీసు, అగ్నిమాపక సిబ్బంది



**మెదక్( ప్రజాజ్యోతి ) అక్టోబర్ 04 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల ఆలయం సమీపంలోని చెక్ డ్యాం వద్ద శనివారం జరిగిన ఘటనలో ఇద్దరు యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో రక్షించారు. హైదరాబాద్ కూకట్‌పల్లి నుండి వచ్చిన సుమారు 20 మంది యువకులు అమ్మవారి విగ్రహ నిమజ్జనం అనంతరం స్నానం చేస్తుండగా వినయ్ అనే యువకుడు కాలు జారి ప్రవాహంలో కొట్టుకుపోయా డు. అతడిని కాపాడేందుకు మరో యువకుడు సాయి కూడా నదిలోకి దిగి ప్రవాహంలో కొంతదూరం కొట్టుకుపోయారు. ఇద్దరూ నది మధ్యలో చెట్లను పట్టుకొని ప్రాణభయంతో నిలిచిపోయారు. ఈ విషయాన్ని గమనించిన తోటి స్నేహితులు, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ, పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఉన్నతాధికారుల సూచనల మేరకు డీఎస్పీ ప్రసన్నకుమార్ , రూరల్ సీఐ జార్జి , అగ్నిమాపక కేంద్ర అధికారి వెంకటేష్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది, పోలీసుల సహకారంతో తాడు సాయంతో నీటిలోకి దిగి ఇద్దరు యువకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారిని అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా స్థానికులు, తోటి యువకులు పోలీసు, అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు. ఈ ఘటనపై మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, విగ్రహ నిమజ్జనాల కోసం వచ్చే వారు నది ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లరాదని సూచించారు. అలాగే పోలీసులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ ప్రమాదంలో ఇద్దరు యువకుల ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు, క్యూఆర్టీ మరియు అగ్నిమాపక సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఘనంగా దుర్గ దేవి శోభాయాత్ర



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 04:** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివ్వంపేట మండల కేంద్రంలోనీ రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాతను దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహం నింపారు. డీజే చిన్నారులు భరతనాట్యం అమ్మవారి వేషధారణల ప్రత్యేక బృందం సాంప్రదాయబద్ధంగా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పూలతో,నిమ్మకాయ దండలతో అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు,చిన్నారుల భరతనాట్యం శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం శివ్వంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు లో అమ్మవారిని నిమజ్జనం చేశారు

# స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసీఎంసీ రూల్స్ ను తప్పక పాటించాలి

**ఎంసి ఎంసి సెంటర్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసి ఎంసి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) రూల్స్ ను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారీ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎంసీఎంసీ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎంసి ఎంసి మీడియా కేంద్రంలో రిజిస్టర్లు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఐడి ఓసి లో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూల్స్ ను పాటించాలని, రూల్స్ కు లోబడి అభ్యర్థులు పోటీ



చేయాలన్నారు. ఎం సి ఎం సి లో పలు అనుమతులు పొంది తద్వారా ఎన్నికలకు ముందు కెళ్లాలని సూచించారు. ఎం సి ఎం సి లో ప్రకటనలు,మొదలగునవి ఎంసీఎంసీ ద్వారానే అభ్యర్థులు అనుమతి పొందాల్సిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు, గర్భిణీలకు ఎన్నికల విధుల్లో మినహాయింపు ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ కు పీఆర్ టీయూ వినతి**

**అందోలు, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఎన్నికల కమీషన్ ద్వారా త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పేర్కొనబడిన ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి 70 శాతం పైన అంగ వైకల్యం కలిగిన ఉపాధ్యాయులకు, గర్భిణీ ఉపాధ్యాయినీలు, ఫీడింగ్ మదర్స్ దీర్ఘకాలిక వ్యాధులచే బాధపడుచున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా పీఆర్ టీయూ జిల్లా పక్షాన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్లకు వినతి పత్రాలను సమర్పించినట్లు జిల్లా అధ్యక్షుడు ఎ. మాణయ్య తెలిపారు. పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులు (6 నెలలలోపు), ఎన్నికలు జరిగే రోజులలో వివాహాది శుభ కార్యాలు గల ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సీనియారిటీ ప్రాతిపదికన (పే స్కేల్ ఆధారంగా) విధుల కేటాయింపు (తక్కువ కేడర్ ఉపాధ్యాయులకు కేటాయించిన స్థానే ఉన్నత కేడర్



ఉపాధ్యాయుల కేటాయింపు)ను జరపాలని కోరినట్లు తెలిపారు. అందుకు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు జిల్లా కార్యదర్శి ఆకుల ప్రభు, వివిధ మండల నాయకులు తెలిపారు.

# హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం

? ఆలయాల్లో ప్రత్యేక పూజలు

? భగవత్ కార్యా లో భాగస్వాములు కావాలి

? దేశాయిపేట మెట్టు రాములు శర్మ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్4** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. పట్లోరీ కొండల్ రావు కుటుంబ సభ్యులు, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్పేట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు



నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ధమారంచ గ్రామానికి చెందిన చాకలి భిక్షపతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## భద్రత నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు తగిన ఏర్పాట్లు

ఎన్నికల కౌంటింగ్ రూమ్ లను పరిశీలన

తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



**తూప్రాన్ ప్రజాజ్యోతి అక్టోబర్ 4** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ ఎంపీటీసీలు, జిల్లా పరిషత్ జెడ్ పి టి సి లకు సంబంధించిన 2వ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. ఇందులో భాగంగా తూప్రాన్ డివిజన్ లోని 6 మండలాలకు సంబంధించి ఎన్నికల కౌంటింగ్ కొరకు తూప్రాన్ మండలం, లింగారెడ్డిపేట గ్రామంలోని నోబెల్ ఫార్మసీ కాలేజీలో కౌంటింగ్ హాల్ ను ప్రతిపాదించేందుకు సౌకర్యం, భద్రత నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు తగిన ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం, ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కాన్డక్ట్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించి నందున రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించ వలసిందిగా ఆర్. డి. ఓ జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ తహసీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి, తూప్రాన్ ఇన్చార్జి ఎంపిడిఓ సతీష్, పాల్గొన్నారు.

## భాజపా జెండా ఎగరేద్దాం

**సమన్వయం తో ముందుకు సాగాలి**

**జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 4:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేసి విజయ దుందుభి మోగిస్తామని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం నాడుబిజేపి పార్టీ కొల్చారం మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల అత్యవసర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దస్ మల్లేష్ గౌడ్ హాజరై కార్యకర్తలతో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులతో అన్ని స్థానాలకు పోటీచేయాలని ప్రతి కార్యకర్త ఒక సైనికునుల పనిచేసి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా పార్టీ కోసం పని చేయాలని పోటీలో ఎవరు ఉన్నా గెలుపే ముఖ్యంగా పనిచేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ , జిల్లా నాయకులు దయాకర్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గయ్య, సామల యాదగిరి , కొంగోడు యాదగిరి ,మండల ప్రధాన కార్యదర్శి, వివిధ మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.